# క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

ఆదివారం, ఫిబ్రవరి 2, 2025 | సంపుటి - 20 | సంచిక 126 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## దేశఅభివృద్ధి జర్నీలో మైలురాయి


- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోదీ విశ్లేషణ



న్యూఢిల్లీ : నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. 2లో

## వైద్య విద్యార్థులకు శుభవార్త

- ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు
- రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లక బడ్జెట్‌లో గ్యారెంటీ



2

# ₹ మధ్యతరగతికి వరాల జల్లు

## 12 లక్షల వరకు పన్ను మినహాయింపు

## వేతనజీవులకు భారీ ఊరట

## రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నువిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0-4 లక్షలు - సున్నా, రూ.4-8 లక్షలు - 5 శాతం, రూ.8-12 లక్షలు - 10శాతం, రూ.12-16 లక్షలు - 15శాతం, రూ.16-20 లక్షలు - 20శాతం, రూ.20-24 లక్షలు - 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

న్యూఢిల్లీ :

వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ. 12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు మిగతా 2లో

## వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన

- బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట
- విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
- ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం
- మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి




2

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు.

హైదరాబాద్ :

బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్ల మెంట్లో కేంద్రాన్ని నిలదీసా మని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు 2లో

## కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికి బడ్జెటే సాక్ష్యం

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం
- 75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు
- కేంద్ర మంత్రి బండిసంజయ్

మిగతా 2లో



## బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

### బడ్జెట్ లో అన్యాయం జరిగినా నిలదీయలేరు

- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్



హైదరాబాద్ : జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజ నాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకు రాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. 2లో



3

## బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

- దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
- నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

## మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

- పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ. 12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి. మిగతా 2లో

# మధ్యతరగతికి వరాల జల్లు

భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జీఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

## వైద్య విద్యార్థులకు శుభవార్త

న్యూఢిల్లీ : వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## దేశ అభివృద్ధి జర్నీలో మైలురాయి

ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్థన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

## కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికి బడ్జెటే సాక్ష్యం

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడించారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.



## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## ౧ వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన

న్యూఢిల్లీ : వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బ్జడెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు.అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బ్జడెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏమీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడించారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బ్జడెట్‌లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం. అవసరమైన మూలధన వ్యయం కల్పించాం' అని ఆర్థిక మంత్రి వివరించారు.

## భూభ్రమణాని వీక్షించగలం

న్యూఢిల్లీ : భూభ్రమణానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్‌చుక్ లద్దాఖ్‌లో భూమి భ్రమిస్తున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీలో ఇంజినీర్-ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న అంగ్‌చుక్.. 24 గంటల పాటు టైమ్‌లాప్స్‌ను ఉపయోగించి వీడియో తీశారు. ఈ మొత్తాన్ని ఒక నిమిషం వీడియోగా క్రోడీకరించారు. ఇందులో భూమి ఎలా భ్రమిస్తోందో స్పష్టంగా కనిపిస్తోంది. అంగ్‌చుక్ మాట్లాడుతూ.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని.. వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. భూ భ్రమణం గురించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడేలా వీడియో రూపొందించాలని తనకు వచ్చిన అభ్యర్థన మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. లద్దాఖ్‌లోని విపరీతమైన శీతల పరిస్థితులు ఉండడం వల్ల వీడియో చిత్రీకరిస్తున్న నాలుగు రాత్రుల్లో పలుమార్లు బ్యాటరీ వైఫల్యాలు, టైమర్ పని చేయకపోవడం వంటి ఎదురుదెబ్బలు తగిలాయని.. కానీ ఎలాగైనా వీడియో రూపొందించాలనే ఆలోచనతో ముందుకువెళ్లానని అన్నారు.

## బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం

లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి డీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబందంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మధ్యా తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

తెలంగాణకు ఏమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ది చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ది చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ది తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ది చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ది చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ది పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బ్జడెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.



# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

హైదరాబాద్ : దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం



బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

## ఇదో దివాళాకోరు బడ్జెట్

### బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది

### బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ : బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవ-య్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది‘ అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

## ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని రేవంత్

### అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు మన సిఎం

### రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

హైదరాబాద్ : రాష్ట్రంలో ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని వాడు, పాలన చెయ్యమంటే ఫాల్తూ మాటలు, పాగల్ మాటలు మాట్లాడుతూ, అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవనలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ పెట్టి తెలంగాణ ప్రజల చేత తన్నించుకొన్నదని, మీరు పెట్టిన సర్వేలోనే ఓట్లు పడేసరికి రేవంత్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు. నిన్న షాద్ నగర్ మీటింగ్‌లో ఫ్రస్టేషన్ తో ఊగి పోతూ ఎప్పటిలాగే ఆ కంపునోరుతో అవే అబద్ధాలు అవే సంస్కారం లేని మాటలు అదే బూతులు మాట్లాడిండని ఆయన మండిపడ్డారు. అందుకే నిన్న ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి గా కాకుండా బూతుల రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన విమర్శించారు. నేను మాట తప్పే, మడమ తిప్పే రకం కాదు అన్నవు రేవంత్ రెడ్డి? మరి రుణమాఫీ నేను రాగానే డిసెంబర్ 9 నాడే చేస్తా అన్నదెవడు ? తర్వాత తెలంగాణ లో ఉన్న దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి ఆగస్టు 15 లోపు చేస్తా అన్నదెవరు? తర్వాత మళ్ళీ దసరా లోపు అన్నదెవరు? రేవంత్ రెడ్డి పూర్తీ అయ్యిందా? రుణమాఫీ నేటికి 4 విడుతలుగా వేసినా కూడా మీ లెక్కల ప్రకారం ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. మా లెక్కల ప్రకారం ఇంకా 30 లక్షల మందికి కాలేదు. ఇది మాట తప్పుడు కాదా ? అని రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు ప్రశాంత్ రెడ్డి. అందుకే నిన్ను ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు కోతల రేవంత్ రెడ్డి అంటున్నారని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. అంతేకాకుండా..'నీ నోటితోనే అన్నవు కేసీఆర్ రెండు పర్యాయాలు కలిపి 29000 కోట్ల రుణ మాఫీ చేసిండు అని మీరే ఒప్పుకున్నారు.. మేము 21000 కోట్లు చేసినం అని కూడా మీరే చెప్పుకున్నరు. మీకంటే కేసీఆర్ 8000 కోట్లు ఎక్కువ చేసినట్టే కదా అని అన్నారు. అదీ మేము డబ్బులు రెడీ చేసి 2 రోజుల్లో ఇస్తామని మా హరీష్ రావు పాలకుర్తి సభలో చెప్పగానే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి మేమివ్వబోయే రైతు బంధును ఆపి నువ్వు రాగానే అవే డబ్బులతో పాత 10,000 ఇచ్చి చేతులు దులుపుకున్నదెవరు? తర్వాత వానాకాలం పంటకు ఎగ్గొట్టి, తర్వాత యాసంగి పంటకు సంక్రాంతి కి ఇస్తానన్నదెవరు ?ఇచ్చినావ రేవంత్ రెడ్డి ? తర్వాత మాట మార్చి జనవరి 26 న టిక్.టిక్ అన్నదెవరు వినిపించిందా టిక్ టిక్ ? ఇప్పుడు మళ్లీ 31 అంటున్నదెవరు..ఇది మాట తప్పుడు కాదా అని వేముల ప్రశాంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

### సమున్నత లక్ష్యం దిశగా బడ్జెట్ కేటాయింపులు

### ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి : వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ అవసరాలకంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించిందన్నారు. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని గుర్తు చేశారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట కలిగించే అంశమన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయన్నారు. పీఎం ధన్ ధాన్య యోజన పథకం ద్వారా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, రుణ సదుపాయాల ద్వారా రైతులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగించారని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఎ-లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందని తెలిపారు.

## ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలపై చర్చ ఏదీ

### పదేళ్లుగా పన్నుల రూపంలో రూ.54.18 లక్షల కోట్ల దోపిడీ

### బడ్జెట్ తీరుపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

న్యూఢిల్లీ : యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ బ్జడెట్ ప్రజలను మోసం చేసేలా ఉందని వ్యాఖ్యానించారు. భాజపా తీరు 'అనేక పాపాలు చేసిన తర్వాత.. భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు. 'గత పదేళ్లల్లో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసింది. ఇప్పుడు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చింది. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని చెబుతున్నారు. దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే.. మోదీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయ పడుతోందని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'ఈ బడ్జెట్‌లో యువత ప్రస్తావనే లేదని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని చెప్పిన మోదీ.. వాళ్లకు కూడా మొండి చేయి చూపించారని ఖర్గే విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం.. ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. 'దళితులు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాల వారి పిల్లలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన లేదు. ప్రైవేటు పెట్టుబడుల్ని పెంచేందు ఎలాంటి చర్యలు లేవు. ఎగుమతులు, పన్ను శ్లాబుల వివరాలను హైలెట్ చేయడం ద్వారా తమ వైఫల్యాలను కేంద్రం ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నం చేసింది' అని ఖర్గే విమర్శించారు. కేంద్ర బడ్జెపై ఆర్థికశాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం స్పందించారు. చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యానికి మించి ఉన్నాయని వ్యాఖ్యానించారు. ' తాజా బ్జడెట్‌లో కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా చేర్చారు. కానీ, అందులో చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యాన్ని మించి ఉన్నాయి' అని చిదంబరం మీడియాతో అన్నారు. 'పన్ను చెల్లించే మధ్య తరగతి ప్రజలను, బిహార్ ఓటర్లను బ్జడెట్ ఆకర్షించింది. ఈ బ్జడెట్‌తో ఉద్యోగులు సంతోషంగా ఉంటారు. ప్రజా కార్యకలాపాల నిర్వహణ కష్టతరమవుతుంది' అని చిదంబరం పేర్కొన్నారు. చిదంబరం గతంలో పలుమార్లు ఆర్థిక మంత్రిగా సేవలందించిన విషయం తెలిసిందే.

## ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో పోటీ

### భారత్‌లోనూ 500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్

న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్సలెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

### ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం

### మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్‌ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

## మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు

### త్రివేణి సంగంలో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవియా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిథువేనియా రాయబారి దయానా మికెవిసీన్స్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలేదని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండి పోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం హిందువులే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు ఇందులో పాల్గొనడం భారత సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. తొక్కిసలాట సంఘటనతో అప్రమత్తమైన యోగి సర్కారు , భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టింది. కుంభ్ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను కూడా రద్దు చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

### బిజెపికి అవకాశం ఇస్తే అందలం ఎక్కిస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ : దేశ రాజధాని నగరం దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ వ్యతిరేక వేవ్ నడుస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఎన్నికల్లో దిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారని జోస్యంచెప్పారు. శనివారం ఆయన ముస్తాఫాబాద్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు ఆ పార్టీ పాలన నుంచి దిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది. మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాల్సిన సమయమిది. ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి. ఈ ఐదేళ్లలో ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నగరంగా దిల్లీని తీర్చిదిద్దుతాం' అన్నారు. 'ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. దిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతుల్యం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదు.. మీరే కాలుష్యాన్ని వ్యాప్తి చేసి యమునను విషపూరితం చేశారు. ఆ నదిని శుభ్రం చేస్తామని, ఛట్ పూజను ఘనంగా నిర్వహిస్తామని, యమునా నదిలో స్నానం చేస్తానని గతంలో చెప్పారు. కానీ, నేటికీ అలా జరగలేదు. దిల్లీ ప్రజల డబ్బుతో రూ.కోట్ల విలువ చేసే ఇల్లు నిర్మించుకోవడమే కాదు.. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. దిల్లీని డంపింగ్ యార్డులా మార్చేశారు. వర్షాలు వస్తే.. దిల్లీ ఓ మురికినీటి సరస్సుగా మారుతోంది. దీంతో వ్యాధులు ప్రబలుతున్నాయి అని దుయ్యబట్టారు.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

### ఎన్‌కౌంటర్‌లో 8మంది మావోల హతం

రాయపూర్ : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## లారీ ఢీకొట్టిన బస్సులు...

### 40 మంది ప్రయాణికులకు గాయాలు

జోగులాంబ : లారీని బస్సులు ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...ఉండల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా వద్ద లారీ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో తిరుపతి వెళ్తున్న బస్సు డ్రైవర్ కాళ్లు విరిగాయి. సుమారు 40 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూల్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సీలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుముతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్పి ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్దిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

# బీహార్ ఎన్నికల కోసం బడ్జెట్ ఇంధనం




### ప్రత్యే దృష్టితో వరాలు కురిపించిన నిర్మలమ్మ

### బడ్జెట్‌లో పలు పథకాలు ప్రకటించిన కేంద్రమంత్రి

న్యూఢిల్లీ : ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్కడ ప్రస్తుతం నితీశ్ కుమార్ నేతృత్వంతోని ఎన్‌డిఎ సర్కార్ ఉంది. అక్కడ మరోమారు అధికారం కోసం ఎన్‌డిఎ ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం బీహార్‌లో జేడీయూతో కలిసి బీజేపీ అధికారాన్ని పంచుకుంటోంది. అలాగే కేంద్ర ప్రభుత్వంలో జేడీయూ కీలక భాగస్వామి. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలనే డిమాండ్‌ను పక్కన పెట్టిన కేంద్రం.. బడ్జెట్‌లో కీలక కేటాయింపులు చేసింది. బీహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో బీహార్‌పై బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. తాజా బడ్జెట్‌లో బీహార్‌కు ప్రత్యేక కేటాయింపులు చేశారు. బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రకటించారు. మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పని చేయబోతోంది. అలాగే బీహార్‌లోని మిథిలాంచల్ ప్రాంతంలో యాభై వేల ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే వెస్టర్న్ కోసి కేనాల్‌కు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఇక, బీహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు. అలాగే ఐఐటీ పట్నాను కూడా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చేందుకు బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమిలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా బిహార్ పై వరాల జల్లు కురిపించారు. అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న ఆ రాష్ట్రానికి వార్షిక పద్దులో ప్రత్యేక స్థానం దక్కింది. 'బిహార్‌లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా బోర్డ్ చూస్తుంది' అని మంత్రి వెల్లడించారు. పదేళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఆ దిశగా బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. బిహార్‌లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. దీనిద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు అందనుంది. బిహార్‌కు ప్రత్యేక హోదా సాధ్యం కాదని తేల్చిచెప్పిన కేంద్రం.. ఎన్నికల ముందు ఇలా వరాల జల్లు కురిపించింది. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల తర్వాత జులైలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో కూడా రహదారుల అభివృద్ధి, గంగానది రెండు లైన్ల వంతెన నిర్మాణం, విద్యుదుత్పత్తి కేంద్రం వంటి పలు ఆర్థిక వరాలు ఇచ్చింది.

## రానున్న రోజుల్లో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట : పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న పుల్లూరు బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింప జేశామన్నారు. 10 లక్షల రూపాయలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించినట్లు వివరించారు. బండపై మంచినీటి సమస్యను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంకును నిర్మాణం చేశాం. 50 లక్షల రూపాయలతో బండపై కల్యాణ మండపం, సుమారు 20 లక్షల రూపాయలతో సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని వివరించారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం జలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పి ఆచరణలో చేసి చూపించామన్నారు.

## ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

### మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి : నిరంజన్‌రెడ్డి



జోగులాంబ గద్వాల : కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కనీసం పంటలక మద్దతు ధర కూడా లభించడం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్లు మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.

## నేడు వసంత పంచమి

### అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం



బాసర : మాఘమాసం మొదలైంది. ఈ నెలలోనే చదువుల తల్లి సరస్వతి పుట్టిన రోజు వచ్చింది. అయితే వసంతపంచమి కూడా ఏ తేదీ అన్న మీమాంస ఏర్పడింది. ఈ ఏడాది వసంత పంచమి ఫిబ్రవరి2వ తేది వచ్చింది. ఆ రోజును వసంత పంచమి అంటారు. హిందూ మతానికి చెందిన చదువుకునే పిల్లలు వసంతపంచమి రోజు సరస్వతి దేవిని పూజిస్తారు. కొత్తగా చదువులోకి అడుగుపేట్టేవారికి ఆరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇందుకోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం 5వ తిధిన వసంత పంచమి జరుపుకుంటాం. క్రోధినామ సంవత్సరంలో వసంత పంచమి ఘనంగా జరుపుకుంటున్నారు. సరస్వతీదేవిని విశేషంగా పూజించి, ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, వారు ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారు. ధృక్ పంచాంగం ప్రకారం .. ఫిబ్రవరి 2 ఆదివారం మధ్యాహ్నం నుంచి పంచమి తిథి మొదలైంది.. ఫిబ్రవరి 3 సోమవారం ఉదయం 10.15 వరకు మాత్రమే ఉంది. సూర్యోదయానికి తిథి పరిగణలోకి తీసుకుంటాం కాబట్టి..వసంతపంచమి ఫిబ్రవరి 3 సోమవారమే జరుపుకోవాలని కొందరి వాదన. అక్షరాభ్యాసాలు నిర్వహించేవారు, ప్రత్యేక పూజలు చేసేవారు ఫిబ్రవరి 3 వతేదిఉదయం పది గంటల లోపే ముగించుకోవాలని పండితులు సూచిస్తున్నారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాంతులు అవుతారని భక్తుల నమ్మకం. అందుకే వసంత పంచమి ఘడియల్లో అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. . ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు.


## న్యాయం కోసం ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ధర్నా

పెద్దపల్లి : ప్రియుడి ఇంటి ముందు న్యాయం కోసం ప్రియురాలు ధర్నాకు దిగిన సంఘటన శనివారం ధర్మారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మేడారంకు చెందిన ఆవుల శిరీష, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్‌తో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. తరువాత వారి పరిచయం ప్రేమగా మారింది. కొన్ని రోజులు కలిసి మెలిసి తిరిగారు. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి శిరీష వెంకటేష్ ఇంట్లోనే ఉంటుంది. వీరికి రెండేళ్ల పాప కూడా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని మభ్యపెడుతూ వచ్చాడని శిరీష వాపోపోయింది. పెళ్లి మాట తీయగానే మాట మారుస్తున్నాడని, అంతే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి వేశాడని ఆరోపించింది. తనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నాడంటూ విలపించింది. ఈ బాధలన్నీ భరించలేక ధర్నాకు దిగినట్లు తెలిపింది.

## సుఖదుఃఖాలు లాభనష్టాలు

**సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ**
**తతో యుద్ధాయ యుజ్యస్వ నైనం పాపమవాప్స్యసి!**

నేనూ, నావారనే మోహంలో మునిగి అస్త్రసన్యాసం చేసిన అర్జునుడిని కర్తవ్యోన్ముఖుడిని చేసే ప్రక్రియలో భాగంగా కృష్ణపరమాత్మ.. 'జయాపజయాలను, లాభనష్టాలను, సుఖదుఃఖాలను సమానంగా భావించి యుద్ధానికి సిద్ధమవ్వు.. అప్పుడు నీకు పాపాలు అంటవు' అని పేర్కొన్నాడు. వ్యక్తిత్వ వికాసానికి చక్కని మార్గదర్శనం చేసే శ్లోకం ఇది. కర్తవ్యాన్ని నిర్ణయించుకోవడంలోనే చేయాలా వద్దా.. అది లాభమా నష్టమా? ఆ పనిని చేయడం సుఖంగా ఉంటుందా.. ఇలాంటి సందిగ్ధత వెలుగుచూస్తుంది. అయితే అంచనాలతో పనిని ఆరంభించి.. ఆశించిన ఫలితం రాకపోతే బాధపడతాం. అలాగే జయాపజయాలు కూడా! ఆరంభిస్తేనే కదా ఫలితం వస్తుంది. మీనమేషాలు లెక్కిస్తూ కూర్చునే వానికి ఫలితాన్ని ఆస్వాదించే అవకాశమే లేదు. సాధారణంగా మన జీవితం ఒక ఫుట్‌బాల్ లాంటిది. ఎవరో తంతారు.. ఎటో వెళ్తాము.. అక్కడ మరొకరు తంతారు.. మరొకచోటికి వెళ్తాము! పై అధికారి తిట్టవచ్చు.. వినియోగదారుడు నిరసించవచ్చు.. కుటుంబం ఈసడించవచ్చు. అర్హత ప్రాతిపదికగా మనకు రావలసిన పదోన్నతిని మరొకరు తన్నుకుపోవచ్చు.. భార్యాభర్తలు ఒకరినొకరు మోసం చేసుకోవచ్చు.. ఇవన్నీ మనకు కష్టాన్ని కలిగించే అంశాలే. ఒక పనిని చేసినప్పుడు అది సత్ఫలితాన్ని ఇస్తే సంతోషం కలుగుతుంది. లేనినాడు.. దుఃఖం మిగులుతుంది. దుఃఖం కలుగుతుందని పని చేయకపోవడం సమంజసమా? ఆకలేస్తే.. భోజనం వండుకోవాలి. వండటం బాధాకరమని మానేస్తే ఆకలి తీరేదెలా? బాధపడటం మనసుకు అలవాటైతే ప్రతి చిన్న కారణానికీ అది బాధపడుతుంది. యోగం అంటే జతపరచడం. బుద్ధిని కర్మాచరణతో జతపరచడం యోగంగా చెబుతారు. అయితే పనిచేస్తున్న సమయంలో కొన్ని పొరపాట్లు జరుగుతాయి. తప్పు జరుగుతుందని పనిచేయడం మానేయడం కన్నా.. బాధలను మౌనంగా భరించడమే ఉత్తమం.



ఆధ్యాత్మికం

# ప్రజల రక్షణ, భద్రత - పోలీస్ బాధ్యత

- నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు
- నేరాల నిర్మూలనకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం
- సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఫారెన్ స్ట్రీట్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఫారెన్ స్ట్రీట్ లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ అదేశాల మేరకు శనివారం పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా సీఐ, నలుగురు ఎస్సై లు, పదిమంది ఏ ఎస్సై లు, 30 మంది కానిస్టేబుళ్లు, 08 స్పెషల్ పార్టీ సిబ్బందితో కాలనీలోని ఇండ్లలలో తనిఖీలు నిర్వహించి, సరైన ధ్రువపత్రాలు లేని 50-బైక్ లు, 06-ఆటో లు, -04 కార్ కు మొత్తం 60 వాహనాలు సిజ్ చేయడం జరిగిందిని పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అనంతరం సిఐ కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుందని తెలిపారు.





# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం 23 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు 33 పరీక్ష కేంద్రాలలో జరిగే విధంగా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు.పబ్లిక్ పరీక్షల




నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## రామగిరి మండల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పి.చంద్ర కుమార్

- మండల అధ్యక్షులు సందేల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం
- పాల్గొన్న రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి

**రామగిరి( పెద్దపల్లి జిల్లా):ఫిబ్రవరి 01:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ పి .చంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వంశీ ఆదేశానుసారం ,రామగిరి మండల అధ్యక్షులు సందేల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పి.చంద్ర కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. సామాజిక సేవలు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓడే టీ చంద్రశేఖర్ రెడ్డి, రామగిరి మండలం అధ్యక్షులు సందెల శ్రీనివాస్, మందల కమిటీ నాయకులు ఆర్.దశరథము తదితరులు పాల్గొని మండల కేంద్రంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఫిబ్రవరి 4న విద్య కమిషన్ ప్రజా అభిప్రాయ సేకరణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఫిబ్రవరి 4న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్‌చే రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యానిపుణులు, ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొనితమఅభిప్రాయాలనువిద్యాకమిషన్‌కుతెలియజేయాలనికలెక్టర్‌ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం ఎం డి ఆర్ పృథ్వీరాజ్

- అమ్మవారి చల్లని చూపు అందరి పై ఉండాలి
- పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్):** పటాన్ చేరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం చేపట్టిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు,ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి మరియు గ్రామస్తులు సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని దేవాలయాల అభివృద్ధి జరగాలని అందుకు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు ముందే ఉంటాను అన్నారు. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మేము మూడు తరాల నుంచి మా కుటుంబం అందరికీ అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నాం. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్‌చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతాను భవిష్యత్తులో అందరూ ఆశించే విధంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# విద్య, వైద్యానికి, ఉపాధికై నిధులేవి?

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?
- కేంద్ర బడ్జెట్లో సామాన్యులకు మళ్లీ మొండి చెయ్యి
- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్య, వైద్యానికి, ఉపాధికి నిధులు సమకూర్చడంలో, నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సామాన్యులను పట్టించుకున్న పాపాన పోలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విమర్శించారు. శనివారం రోజున కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆమెకు వరుసగా ఇది 8వసారి. ఈ బడ్జెట్‌లో రైతులు, పేదలు, మహిళలు, యువతపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు పెట్టి యువత ను మళ్ళీ మోసం చేశారని, మోడీ గ్యారెంటీ ల్లో ఈ పది సంవత్సరాలు చూస్తే యాడదికి రెండు కోట్ల ఉద్యోగాల చొప్పున 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి కానీ కనీసం యువతను మరిచిపోయి కనీసం ఉద్యోగా అవకాశల పై నోరేత్తలేదని, ఈ బడ్జెట్లో ప్రవేశపెట్టిన తీరు చూస్తే యువతపై సవతి తల్లి ప్రేమను కనపరు స్తున్నట్టు ఉన్నదని, కేవలం రాజకీయ లబ్ది కోసమే గ్యారెంటీలు ప్రవేశ పెట్టి గద్దెనెక్కారని, కేంద్ర బడ్జెట్ లో కనీసం యువత విమర్శించారు. ఇక పేద ప్రజలకు బడ్జెట్లో ఎలాంటి లాభం లేదని, పేదల నడ్డి విరిచే విధంగా ఉందని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పటికైనా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిజెపి ప్రభుత్వం పాటుపడాలని హితవు పలికారు.

## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక...



**జమ్మికుంట ఫిబ్రవరి 1 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట లోకల్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మారపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జక్కే సుమన్ (సాయి), శనిగరపు దేవేందర్, సెక్రటరీగా దండ వేన మధు, జాయింట్ సెక్రటరీగా జీడి కుమార్, లను ఎన్నుకున్నట్టు జమ్మికుంట లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మారేపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## త్వరలోనే జర్నలిస్టుల సమస్యలకు

# పరిష్కారానికి కృషి చేస్తా

- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితులకు న్యాయం - మాట ఇచ్చాం, నెరవేర్చుకున్నం
- దళిత బంధు నిధులు రాకుండా ఆపింది కౌశిక్ రెడ్డి
- నిధుల విడుదలకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు
- ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడు




**హుజురాబాద్ ఫిబ్రవరి 1 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని,దళిత బంధు నిధుల విడుదల ద్వారా మరోసారి అది రుజువైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు దళిత బంధు నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్‌కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని, ప్రభుత్వ పథకాలపై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మార్చ్ 31 వరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని, తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ లు పెట్టడం కాదని ప్రజల వద్దకు వెళ్తే వారే కౌశిక్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

**-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి ...**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి పలువురు జర్నలిస్టులు ప్రణవ్ నివాసంలో కలవగా వారు తెలిపిన ప్రతి సమస్యను తెలుసుకున్న ప్రణవ్ వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిష్కారం అయ్యే విధంగా కృష చేస్తానని తెలిపారు.

# ఉద్యోగులందరి కృషితో బొగ్గు ఉత్పత్తి

- జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-త్రీ జియం నరేంద్ర సుధాకరరావు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ జనవరి నెలలో ఆర్.జి-త్రీ ఏరియాకు నిర్దేశించిన 5.88 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.84 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 45.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 43.01 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 95 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.67 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓ.సి.పి-వన్ గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.09 లక్షల టన్నులు అనగా 94 శాతం, ఓ.సి.పి-టు గనికి నిర్దేశించిన 2.60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.74 లక్షల టన్నులు అనగా 105 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, జనవరి 01( ది క్రైమ్ న్యూస్):** పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్ లో భక్త మార్కండేయ చిత్రపటానికి పద్మశాలీలు పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ మృకండు మహర్షి సంతానం అయిన మార్కండేయుడు బాల్యంలోనే శివారాధనతో యముడిని జయించి, ఆ పరమశివుడి ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గునుడు అన్నారు. పద్మశాలీల ఆరాధ్యుడైన మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే జీవితానికి పరమార్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు యాదగిరి, పద్మశాలీ సంఘం నాయకులు ఎల్లె పెద్ద వెంకటయ్య గుండ మురళి, సామల హరికృష్ణ, గాదాసు రవి, సామల రాజేంద్రప్రసాద్, కామని వెంకటరమణ, చందు, పెగడ పరశురాములు, వెంకటేష్, రమేష్ , భిక్షపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న యువకుడు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** వరంగల్‌కు చెందిన ఎర్రం అనిల్ అనే వ్యక్తి తన నిజాయితీని చాటుకున్నాడు. గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన చిట్యాల రంజిత్ అనే సింగరేణి కార్మికుడు తన పర్సును బస్టాండ్ సమీపంలో పొగొట్టుకున్నాడు. వరంగల్‌కు చెందిన ఎర్రం అనిల్‌కు ఆ పర్సు దొరకగా, వెంటనే అనిల్ సమీపంలో ఉన్న రామగుండం ట్రాఫిక్ పోలీసులకు అందించి నిజాయితీ చాటుకున్నాడు. రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు ఆదేశాల మేరకు పర్సులో ఉన్న నెంబర్ ప్రకారం చిట్యాల రంజిత్‌ను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం పర్సు దొరికిన అనిల్ చేతుల మీదుగా రంజిత్‌కు పర్సును అప్పగించారు. ఆ పర్సులో ఐదు వందల నగదుతో పాటు ఎటిఎం కార్డు, క్రెడిట్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఐడెంటి కార్డులు ఉన్నాయి. ఈ సందర్భంగా అనిల్‌ను ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు, ఎస్ఐ హరి శేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, వెంకటేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## నందమూరి తారక రామారావు

# అభిమాన సంఘం



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్, నటుడు నందమూరి బాలకృష్ణకు సినీ రంగానికి చేసిన సేవలకు గానూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన విషయం తెలిసిదే. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం శ్రీ నందమూరి తారకరామారావు అభిమాన సంఘం అధ్యక్షులు బి కే యాదయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో సమాజం పట్ల బాధ్యతాయుతమైన జీవనశైలిని అవలంబిస్తూ మనకెంతో ఇచ్చిన సమాజానికి మనం ఏదైనా తిరిగి ఇవ్వాలనే దృక్పథం కలిగిన నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం రామచంద్రపురం అధ్యక్షులు బి కే యాదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కే నాగేష్, సి నరసింహ, బి బీరప్ప, శివరాజ్, ఎస్ శ్రీకాంత్ కాజా, రాజు నాగేష్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు..



**జమ్మికుంట ఫిబ్రవరి 1 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ లు డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాద పూర్వకముగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రములో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైస మహేందర్, పాతకాల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని అందరూ మమేకమై ఏకతాటి మీదికి వచ్చి విజయాలను సాధించాలని సూచించడం జరిగింది.

## జన్మదినం సందర్భంగా

# నిత్యవసర వస్తువుల పంపిణీ




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** సింగరేణి కార్మిక నాయకుని జన్మదిన సందర్భంగా నిత్యావసర సరుకులను శనివారం చేశారు.సింగరేణి సంస్థ రామగిరి మండలంలోని ఆర్జీ-త్రీ,ఓసిపి-టు లో పనిచేస్తున్న ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి, అర్జి-త్రీ ఏరియా జిఎం కమిటీ సభ్యులు ,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులు ఎల్లంకి రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం ఎల్లంకి రామారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నెలకు రూ.వంద - ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని, మధురమైన లక్షణాలను ఒక మంచి జ్ఞాపకంగా అందివ్వడానికి కృషి చేస్తున్న యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, కూరగాయలు అందివ్వడం చాలా సంతోషం గా ఉంది అన్ని తెలిపారు.మీరు కూడా మీ మధురమైన క్షణాలను సాటి వారికి సహాయం చేసి మధురమైన జ్ఞాపకాలుగా మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మేకల మారుతి యాదవ్, సింగరేణి యువ బలగం సభ్యులు మొత్తుకురి రాజు, తాటి సదన్ గౌడ్ , తొట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్ అడ్వైజర్‌ను కలిసిన ఆర్.జి.త్రీ జి.యం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** సింగరేణి సంస్థ అటవీ, పర్యావరణ సలహాదారు ఎం.సి.ఫర్గెయిన్ శనివారం రామగుండం రీజియన్‌లో పర్యటించారు. పదవీ బాధ్యతలను స్వీకరించిన తర్వాత మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా వారిని ఇల్లందు క్లబ్ నందు రామగుండం- త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, మొక్కనుఅందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, తదితరులు ఉన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో
# ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతం
## • కమీషనరేట్‌లో 88 మంది బాలలకు విముక్తి



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతంగా నిర్వహించడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు, రోడ్డుపై బిక్షాటన చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 11 విజయవంతంగా ముగిసిందని సిపి తెలిపారు. కమీషనరేట్‌లోని ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీంలు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, దానిలో కమీషనరేట్ పరిధిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో బాలురు 11, బాలికలు 03 మొత్తం మంది 14ని గుర్తించి 02 కేసులు నమోదు చేసి 4గురు బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలిపారు.

మంచిర్యాల జిల్లా పరిధిలో బాలురు 55, బాలికలు 19 మొత్తం మంది 74 మంది గుర్తించి ఒక కేసు నమోదు చేసి ఇద్దరు బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారికి, డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.





# లక్ష డప్పులు - వెయ్యి గొంతుల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** మంథని పట్టణంలో అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంథని సామ్యూల్ ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చందు ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే భారీ సాంస్కృతిక ప్రదర్శన లక్ష డప్పులు - వెయ్యి గొంతుల కార్యక్రమ వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది అంతకుముందు గాయకుడు ఏట రవి డప్పు కళాకారుల సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు ఆరేపల్లి నాగరాజు కోటపర్తి సమ్మయ్య లు ఆటపాట నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సామ్యూల్ మంథని చందు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ వెంటనే ప్రకటించాలని సామాజిక సమన్యాయం కేవలం రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే సాధ్యమవుతుందని లక్ష డబ్బులు వేయి గొంతులో కార్యక్రమం భారీ సాంస్కృతిక ప్రదర్శన హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం నుంచి ప్రారంభమవుతుందని ఈ ప్రదర్శనలో మాదిగల ప్రభంజనం సృష్టించ బోతుందని యావత్ ప్రపంచం దృష్టి ఫిబ్రవరి 7వ తేదీన జరిగే ఈ కార్యక్రమం పై ఉందని ఇప్పటికైనా రిజర్వేషన్ ప్రకటించి పాలకులు తమ చిత్తశుద్ధిని ప్రదర్శించుకోవాలని రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడే వారి చెవులు తూట్లు పడే విధంగా హైదరాబాదులో డప్పుల దండోరా మోగబోతుందని ఇకనైనా వర్గీకరణ శక్తులు కళ్ళు తెరిచి వర్గీకరణకు సహకరించాలని లేదంటే వాళ్లకు చావు డప్పులు కొట్టడం ఖాయమని కావున మంథని నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొని ఏబిసిడి వర్గీకరణ సాధించు కుందామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ, బూడిద శంకర్ మాదిగ, జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ మాదిగ, వేల్పుల గట్టయ్య మాదిగ, ముత్యాల లింగయ్య మాదిగ, మంథని లింగయ్య, విరుగురాల ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను వెంటనే భేషరతుగా
# ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలి
## • బిజెవైఎమ్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి ఆంజనేయులు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి1(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి సర్కారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీ ల పేరుతో ఎన్నో రకాల హామీలను ఇచ్చి కాలయాపన చేయడం దురదృష్టకరమని మానకొండూర్ బిజెవైఎమ్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి ఆంజనేయులు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి దానికి తోడు పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు అయినా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, లాంటి నాయకులను తీసుకువచ్చి బహిరంగ సభలలో వారితో కూడా చెప్పించారు అలాగే వారి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9వ తేదీనే అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారం చేపట్టిన తర్వాత వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్కటి అమలు



చేయలేదని అన్నారు. ఆపైన పార్లమెంటు ఎన్నికల్లో దేవుళ్ళ మీద ఒట్టు వేసి నమ్మించి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందాలని ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా అమలు చేస్తామని, డాక్టర్ అంబేద్కర్ సాక్షిగా రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తేదీన కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇలా నాలుగు పథకాలను అమలు చేస్తామని చెప్పి ఆరోజు అర్ధరాత్రి నుంచి అర్హులైన వారి అకౌంట్లలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు వేస్తామని చెప్పి చివరికి మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి కేవలం ఆయా గ్రామాల్లో పూర్తిగా అర్హత గల వారిని విస్మరించడం బాధాకరమని రాష్ట్ర ప్రజలను రాహుల్ గాంధీ సోనియా, గాంధీ ప్రియాంక గాంధీ లను వారి అధినాయకులను దేవుళ్లను చివరికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సాక్షిగా చెప్పి ఇలా రాష్ట్ర ప్రజలను మోసం చేయడం అత్యంత బాధాకరమని ప్రజలు మీ మీద నమ్మకంతో అధికారం ఇస్తే ఇలా మోసం చేయడం వంచించడమేనని నాడు ఇచ్చిన హామీలను వెంటనే భేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురవుతారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## రొంపి కుంటలో భక్త మార్కండేయ మహర్షి జయంతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో భక్తమార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా పద్మశాలి సేవా భవనంలో మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్ పంపిణీని చేశారు. గ్రామశాఖ అధ్యక్షులు కూచన మల్లయ్యమహర్షి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కుందారపు బాపు ముఖ్య అతిథిగా పాల్గొని మార్కండేయ మహర్షి గొప్ప శివభక్తుడు అని వివరించారు. ఈ కార్య క్రమంలో గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి కుందారపు శంకర్, మల్లయ్య, కొండి మల్లయ్య,అనిల్,రాంబాబు,వేములశ్రీనువాస్, ఊరగొండకనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఎపిఎ జియం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి జనవరి నెలలో నిర్దేశించిన 0.18 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.11 లక్షల టన్నులు అనగా 61 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.13 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

## రక్బి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ రగ్బీ పోటీలకు యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల1 నుండి 3 వ తేదీన మంచిర్యాల జిల్లా నస్పూర్ కె.జి.ఏ. డిఫెన్స్ అకాడమీ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ రగ్బీ పోటీలకు యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు బి.సాయి అక్షయ్, కె శ్రవణ్,ఎం. హర్షవర్ధన్ లు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు.

## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి...



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 01 (ది క్రైమ్ న్యూస్):** జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థి. ఈనెల 4 తేదీ నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో నిర్వహించే జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఏం సంప్రీత్‌ను డీఈవో మాధవి అభినందించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ మాధవి జాతీయ క్రీడాకారున్ని అభినందిస్తూ పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయస్థాయిలో పాల్గొనడానికి వెళ్తున్న క్రీడాకారుడు మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎంఈఓ రాజయ్య, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ విద్యార్థి ఏం సంప్రీత్‌ను కోచ్ సత్యనారాయణను అభినందించారు.

# ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి, ఫిబ్రవరి 01 ( ది క్రైమ్ న్యూస్ ):** ఎలిగేడు మండలం నర్సాపూర్, నారాయణపల్లి, ఎలిగేడు, దూళికట్ట, బురహన్మియాపేట గ్రామాలను శనివారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని త్వరలోనే సమస్యలను పరిష్కారం చేస్తానని తెలిపారు ముందుగా పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కారించారు. బూరహనీమియాపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దామోదర్ రెడ్డి ని ఎమ్మెల్యే పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డిదుగ్యాల సంతోష్ రావుమాజీ సర్పంచ్ లు సింధుజ వెంకటేశ్వర్ రావు, వామన్ రావుపర్శరాములు గౌడ్ మరియు తిరుపతి గౌడ్, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, రంగు శ్రీనివాస్ వెంకటేష్, పుల్ల రావు, వెంకటేశ్వర్ రావు, రాజానర్స్, భూమేష్ అమ్ముల రమేష్, వెంకట్ రెడ్డి, లక్ష్మ రెడ్డి అనిల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం(టీ.పి.యూ. ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

- ఉత్తమ పద్మశాలి ఉద్యోగులకు సన్మానం
- మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 01:** పద్మశాలీయుల ఆరాధ్యదైవం మార్కండేయ జయంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవము వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొందిన విశిష్ట సేవలకు ప్రశంసాపత్రాలను అందుకున్న పలు శాఖలు, సంస్థలో పనిచేస్తున్న పద్మశాలిలను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికై సింగరేణి సంస్థ ఆర్జీ-టు జనరల్ మేనేజర్ చే సన్మానించబడిన ఓసి-త్రీ అసిస్టెంట్ సూపరింటెన్డెంట్ (క్లరికల్) గా పనిచేస్తున్న మెండే లక్ష్మయ్య-అనూష దంపతులు, సెక్యూరిటీ జమేదారుగా పనిచేస్తున్న వాయిలాల రమేష్-తిరుమలదేవి దంపతులను, 25 సంవత్సరాలుగా ఆక్టివ్ మైన్స్ రెస్క్యూ ట్రేనుడు పర్సన్ గా పనిచేస్తూ సిల్వర్ జూబ్లీ అవార్డు పొందిన హెడ్ ఓవర్మన్ ఎలిగేటి ఆనందం-సుజాత దంపతులు, ఓవర్మన్ పేరాల శ్రీనివాస్ మరియు పోలీస్ శాఖలో విశిష్ట సేవలకు పాలనాధికారిచే ప్రశంసాపత్రాలు పొందిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వోడ్నాల శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఆడెపు శారద, హెడ్ కానిస్టేబుల్ ఎలిగేటి మల్లేశం, కానిస్టేబుల్ వెంగళ అభిషేక్ గార్లను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫోటో జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని, వందలసంఖ్యలో పనిచేస్తున్న సంస్థ/శాఖలలో అత్యుత్తమ సేవలందించి మన పద్మశాలీయులు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అన్నారు.మొదట మార్కండేయ ఫోటోకు పూలమాలతో పూజించి, జై మార్కండేయ స్మరణతో నినాదాలిచ్చి, మీఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, అసోసియేట్ అధ్యక్షులు తాటిపాముల రమేష్, ఉపాధ్యక్షులు మహేశుని వెంకటేశం, శ్రీమతి ఆడెపు శారద, సహాయ కార్యదర్శి బండి శ్రీనివాస్, చింతకింది రమేష్, కన్నం వెంకటేష్, తాటిపాముల కిషన్, గోనె విశ్వనాథం, కోట అశోక్, తాటిపాముల పోచాలు, మేన మహేందర్, బూర్ల వేణుగోపాల్, భీమయ్య సిరిపురం శ్రీధర్, భూలక్ష్మి సిహెచ్ రమేష్, బూర్ల నారాయణ, పృథ్వీరాజ్, సతీష్, రాజేశం తదితర పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.






# మాదిగల డప్పుల మహా ప్రదర్శనతో ప్రభుత్వం దిగి రావాలి..

- కొలెపాక వెంకట్ మాదిగ..
- లక్షల డప్పులు, వేల గొంతుకలను జయప్రదం చేయండి: డప్పు రామస్వామి.
- జగద్గిరిగుట్టలో ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన....

**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) ఫిబ్రవరి 01:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 7లో ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు.. వేల గొంతుకల ప్రదర్శన లో మాదిగలు.. వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్.. ఎం జె ఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ , జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి. గణేష్, నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగల ఆనంద్, డి. రమేష్, రవీందర్, స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి. యాదగిరి, అల్వాల భాస్కర్, డి. మల్లేష్, అనిల్ చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# గజ్జల కుటుంబానికి పరామర్శ

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్..**



**పెగడపల్లి, ఫిబ్రవరి 1 (ది క్రైమ్ న్యూస్):** పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్జల స్వామి కుటుంబాన్ని పరామర్శించిన సి పి ఐ ఇరుగురాల భూమేశ్వర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యమంలో పనిచేసిన వామపక్ష భావజాలం కలిగినటువంటి తన నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ జడ్పీటీసీ గజ్జల వసంత మరణం చాలా బాధాకరం.. ఆమె మృతి పేద ప్రజలకు తీరని లోటు అన్నారు. దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి వ్యక్తి అని ఆమె మృతి పట్ల ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, డి హెచ్ పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, మండల కన్వీనర్ బొమ్మన పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ ఆత్మకూరి చందు, జుట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా మాతా శిశు ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 31 సంవత్సరాల వయస్సు గల మహిళా 6 వారాల 2 రోజుల గర్భం ఫల్లోపియన్ ట్యూబ్ లో ఏర్పడి , అది పగిలి తీవ్రమైన రక్త స్రావం కడుపు లో జరుగగా ,సదరు పేషెంట్ శనివారం రోజు ప్రైవేటు హాస్పిటల్ సంప్రదించగా స్కానింగ్ చేసి, హయ్యర్ సెంటర్ కు రీఫెర్ చేశారు . ఆ మహిళ ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించిన వెంటనే, గవర్నమెంట్ హాస్పిటల్ లో డ్యూటీ లోఉన్న స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ లావణ్య, మత్తు స్పెషలిస్ట్ డాక్టర్.శౌరయ్య, ఆర్.ఎం.ఓ డాక్టర్. రవీందర్ , ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వంటి సీనియర్ వైద్యుల సమక్షంలో గంట వ్యవదిలో అవసరమైన రక్త పరిక్షలు నిర్వహించి కడుపు లోపల కలెక్ట్ ఐన సుమారుగా ఒక లీటర్ రక్తాన్ని తీసేసి బ్లీడింగ్ పాయింట్ ని కంట్రోల్ చేసి ఆపరేషన్ విజయవంతగా చేయడం జరిగింది.ఇట్టి సర్జరీ వల్ల మహిళా ప్రాణం కాపడగలిగారు.ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

# రవాణా శాఖ కర్యాలయానికి స్థలంకేటాయించాలి..

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రవాణా శాఖాధికారుల వినతి....**



**జగిత్యాల, ప్రతినిధి ( ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి స్థలం కేటాయించాలని జిల్లా రవాణా శాఖ అధికారులు, ఆర్ టీ ఏ సభ్యులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని ఆయన నివాసం ఇందిరా భవన్ లోజిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ , ఎం వి ఐ లు రామారావు, అభిలాష్, ప్రమీల,ఆర్టిఏ సభ్యులు కమటాల శ్రీనివాస్ లు కలిశారు. ప్రస్తుతమున్న కార్యాలయ స్థలము జిల్లా కేంద్రానికి దూరం కావడమే కాకుండా పూర్తి అరకొర వసతులతో ఉందని గతంలో కార్యాలయానికి కేటాయించిన స్థలము వరద కాలువను ఆనుకొని ఉండడంతో కార్యాలయానికి వివిధ అవసరాలతో విచ్చేసే వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందనిఎమ్మెల్సీకి వివరించారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇట్టి విషయమై పూర్తిస్థాయిలో ఆలోచించి ప్రజలకు అందుబాటు లో ఉండి భావి తరాలకు ఉపయోగం పడే విధంగా స్థలాన్ని కేటాయించాలనిజీవన్ రెడ్డిని కోరామని ఆర్టీఏ సభ్యులు శ్రీనివాస్ చెప్పారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్యాలయ స్థల సేకరణ కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కమటాల శ్రీనివాస్ వివరించారు.ఎమ్మెల్సీని కలిసిన వారిలో ప్రయివేట్ బస్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మాదాడి సుధాకర్ రావు, ఎగ్బల్ ఉస్సేన్, శ్రీనివాస్, తదితరులున్నారు..

# తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు, హ్యాట్రిక్

## అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో చరిత్ర సృష్టించిన వైష్ణవి శర్మ




2025 మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరినప్పటి నుండి, లెఫ్ట్-ఆర్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్లను కుదిపేసిన ఆమె, భవిష్యత్తులో భారత మహిళా క్రికెట్‌కు కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలిచే అవకాశముంది. వైష్ణవి శర్మ తన అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన రోజే చరిత్ర సృష్టించింది. మలేషియాపై తన తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు తీసి, హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ స్పిన్నర్‌గా నిలిచింది. ఆమె బౌలింగ్‌కు ప్రత్యర్థి జట్టు నిలవలేకపోయింది. భారత కెప్టెన్ నికి ప్రసాద్ తన ఆటను ప్రశంసిస్తూ, "ఆమె దేశం కోసం తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించింది," అని తెలిపారు. వైష్ణవి ప్రతిభ కొత్తేమీ కాదు. 2022లో జరిగిన మహిళల అండర్-19 టీ20 ట్రోఫీ ఫైనల్‌లో ఆమె తన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు కర్ణాటకను ఓడించేందుకు కీలక పాత్ర పోషించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో ఆమె 2 వికెట్లు తీసి, 50% డాట్ బాల్స్ వేయడం ద్వారా తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. 2022 అండర్-19 టోర్నమెంట్‌లో ఆమె 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. తన అద్భుత ప్రదర్శనకు గాను, %దీజజ×% ఆమెను 'జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ %-% ఉత్తమ మహిళా క్రికెటర్ (జూనియర్ డొమెస్టిక్)' అవార్డుతో సత్కరించింది. 2023లో, అండర్-19 టీ20 ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వైష్ణవి తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఆమె 4 ఓవర్లలో మెయిడిన్ బౌలింగ్ చేస్తూ కర్ణాటక కెప్టెన్ నికి ప్రసాద్ వికెట్‌ను కూల్చింది. మిజోరామ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ, 22 డాట్ బాల్స్ వేయడంతో పాటు, కేవలం 2 పరుగులకే 2 వికెట్లు తీసింది. 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్‌లోనూ వైష్ణవి అదే విధంగా కొనసాగింది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో ఆమె 15 వికెట్లు తీసి, అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచింది. మలేషియాపై 5 వికెట్లు తీసిన తర్వాత, సూపర్ సిక్స్‌ల్లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో 3-15తో రాణించింది, ఇంగ్లండ్‌తో సెమీ ఫైనల్‌లో తన అద్భుత బౌలింగ్‌తో 3 వికెట్లు తీయడంతో, భారత్ తేలికగా విజయం సాధించింది. సెమీఫైనల్‌లో ఆమె షార్లెట్ స్టబ్స్, ప్రిషా థానవాలా, షార్లెట్ లాంబెర్ట్‌లను వరుసగా ఔట్ చేస్తూ ఇంగ్లండ్‌ను కష్టాల్లో పడేసింది. ఒక్క ఆరు బంతుల వ్యవధిలోనే ఇంగ్లండ్ జట్టు 89/5 నుంచి 92/8కి పడిపోయింది. గ్వాలియర్‌కు చెందిన వైష్ణవి చిన్నతనం నుండి క్రికెట్‌పై ఆసక్తి చూపించింది. ఐదు సంవత్సరాల వయసులోనే తాన్సెన్ క్రికెట్ అకాడమీలో శిక్షణ ప్రారంభించింది. తన స్పిన్ బౌలింగ్‌లో వేగాన్ని, నియంత్రణను రవీంద్ర జడేజాను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంది. ఇప్పుడు, భారత జట్టు 2025 అండర్-19 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. టైటిల్‌ను కైవసం చేసుకునే క్రమంలో వైష్ణవి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. వైష్ణవి శర్మ తన అసాధారణ ప్రతిభతో భారత మహిళల క్రికెట్‌లో కొత్త శకం ఆరంభించనుంది. ప్రపంచకప్‌లో తన అద్భుత ప్రదర్శనతో పాటు, గతంలోనూ దేశవాళీ క్రికెట్‌లో రాణించిన విధానం చూస్తే, భవిష్యత్తులో ఆమె భారత ప్రధాన స్పిన్నర్‌గా మారే అవకాశముంది. ఈ యువ స్పిన్నర్ భారత క్రికెట్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లనుందని అనడంలో సందేహమే లేదు.

# స్పోర్ట్స్



## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు

### ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర

ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలోనే అత్యధిక వికెట్ల తీసిన బౌలర్‌గా నిలిచాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో 7 వికెట్లు తీయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలోనే ప్యాట్ కమిన్స్, రవిచంద్రన్ అశ్విన్‌లను అధిగమించాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. డబ్ల్యూటీసీ చరిత్రలోనే 200 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా లయన్ 49 మ్యాచ్‌ల్లో 203 వికెట్లు తీసి అతన్ని అధిగమించాడు. ప్యాట్ కమిన్స్ 47 మ్యాచ్‌ల్లో 200 వికెట్లతో తర్వాతి స్థానంలో ఉండగా.. అశ్విన్ 195 వికెట్లతో మూడో స్థానంలో నిలిచాడు. మిచెల్ స్టార్క్(168), జస్‌ప్రీత్ బుమ్రా(156) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా శ్రీలంక గడ్డపై అత్యధిక వికెట్లు తీసిన విదేశీ బౌలర్‌గా కూడా నాథన్ లయన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను అశ్విన్‌ను అధిగమించాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో ప్రభత్ జయసూర్యను ఔట్ చేసి ఈ ఫీట్ సాధించాడు. శ్రీలంక గడ్డపై నాథన్ లయన్ ఇప్పటి వరకు 39 వికెట్లు తీయగా.. అశ్విన్(38), సయీద్ అజ్మల్(38), షేన్ వార్న్(37), యాసిర్ షా(33) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 242 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 654/6 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఉస్మాన్ ఖవాజా(232) డబుల్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(141), జోష్ ఇంగ్లీస్(102) సెంచరీలతో చెలరేగారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో165 పరుగులకే కుప్పకూలింది. మాథ్యూ(5/63) ఐదు వికెట్లు తీయగా.. నాథన్ లయన్(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. దాంతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 247 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.



## గంభీర్ స్ట్రాటజీని తప్పుపట్టిన పీటర్సన్

ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని సూచన

టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ అమలు చేస్తున్న ఒక స్ట్రాటజీని ఇంగ్లాండ్ మాజీ స్టార్ కెవిన్ పీటర్సన్ తప్పుపట్టాడు. అలా చేయడం సరికాదని విమర్శించాడు. ముఖ్యంగా మూడో టీ20లో టీమిండియా ఓటమికి పరోక్షంగా ఆ స్ట్రాటజీ కారణమైందని తెలిపాడు. ఆ స్ట్రాటజీ ఏంటో కాదు.. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్.. మూడో టీ20లో ఈ పద్ధతితోనే ఇండియా భంగపాటుకు గురైందని ఇప్పటికే పలువురు మాజీలు విమర్శించాడు. తాజాగా పీటర్సన్ కూడా అందులో చేరాడు. ఓపెనర్లుగా వస్తున్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ లు ఒకరు కుడిచేతి వాటం కాగా, మరొకరు ఎడమ చేతివాటం కలిగిన బ్యాటర్లు. అయితే వీరిలో ఎవరు ఔటైతే వారి ప్లేసులో అదే చేతి వాటం కలిగిన బ్యాటర్లు బరిలోకి దిగాలన్నది ఈ రూల్. ఈ కారణంగానే నెం.3లో ఎవరు ఆడాలన్న అంశంపై పీటముడి పడుతోంది. రెండో టీ20లో అజేయ ఫిఫ్టీతో జట్టును గెలిపించిన తెలుగు కుర్రాడు తిలక్ వర్మను మూడో టీ20లో అదే స్థానంలో బ్యాటింగ్ కు పంపలేదు. అతనికి బదులుగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను పంపించారు. అయితే అతను త్వరగానే వెనుదిరిగాడు. అలా, ఒక్కో బ్యాటర్ అవుతున్న కొద్ది, అదే చేతివాటం గల బ్యాటర్లు క్రీజులోకి రావడాన్ని తప్పుపట్టాడు. ఈక్రమంలో స్పెషలిస్టు బ్యాటర్ అయిన ధ్రువ్ జురెల్ నెం.8లో బ్యాటింగ్ కు దిగాల్సి వచ్చింది. అతని కంటే ముందు బ్యాటింగ్ కు దిగిన ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ బంతులు వేస్ట్ చేశారు. దీంతో భారత్ ఓటమిపాలైంది. నిజానికి ధ్రువ్ కాస్త ముందు దిగితే ఫలితం వేరేలా ఉండేదని అభిమానులు చర్చించుకుంటున్నారు. ధ్రువ్ లాంటి స్పెషలిస్టు బ్యాటర్ ను నెం.8లో ఆడించడం ఏంటో తనకు అర్థం కాలేదని, ఇలా లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం బ్యాటింగ్ ఆర్డర్ ను దెబ్బతీసుకునడం సరికాదని పీటర్సన్ పేర్కొన్నాడు. ఇక తరచూ జట్టులో బ్యాటింగ్ స్థానాలను మార్చకూడదని, ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని పీటర్సన్ సూచించాడు. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం జట్టు బ్యాటింగ్ ఆర్డర్ ను అస్థిరపరచడం కరెక్టు కాదని, నాణ్యమైన బ్యాటర్లకు ఎక్కువ బంతులు ఆడే అవకాశం కల్పించాలని సూచించాడు. ఇక శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో భారత టీమ్ మేనేజ్మెంట్ ఇలాంటి ప్రయోగాలకు పోలేదు. అవసరానికి తగిన విధంగా వ్యవహరించి మంచి ఫలితాన్ని రాబట్టింది.




## హార్దిక్ పాండ్య టీ20ల్లో 1500 పరుగుల పరుగులు

భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తాజాగా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 1500 పరుగుల పరుగులు, 50 వికెట్లతోపాటు కనీసం ఐదు ఫిఫ్టీలు చేసిన తొలి భారత ప్లేయర్ గా నిలిచాడు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20లో పాండ్యా ఈ ఘనత సాధించాడు. 79/5తో జట్టు క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు బ్యాటింగ్ కు దిగిన పాండ్యా.. 27 బంతుల్లోనే అర్థ సెంచరీ చేశాడు. ఓవరాల్ గా 30 బంతుల్లో 53 బాదిన సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు ఫోర్లు, కళ్లు చెదిరే నాలుగు సిక్సర్లు కూడా ఉన్నాయి. మరో ఆల్ రౌండర్ శివమ్ దూబేతో కలిసి భారత్ భారీ స్కోరు సాధించేందుకు బాటలు వేశాడు. ఈ క్రమంలో టీ20ల్లో అరుదైన ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటికే ఈ జాబితాలో ముగ్గురు అంతర్జాతీయ ప్లేయర్లు చోటు సాధించారు. తొలుత బంగ్లాదేశ్ కు చెందిన స్టార్ ఆల్ రౌండర్ షకీబల్ హసన్ చోటు దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన మహ్మద్ నబీ, జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా ఈ జాబితాలో స్థానం సంపాదించారు. తాజాగా హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్ లో ఫిఫ్టీ చేయడం ద్వారా ఈ ఘనత సాధించాడు. వైట్ బాల్ క్రికెట్ లో తిరుగులేని ఆల్ రౌండర్ గా ఎదిగిన పాండ్యా.. అటు బ్యాట్, ఇటు బంతితోనూ సత్తా చాటి టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఇక మూడో టీ20లో చివరివరకు నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడని విమర్శల పాలయ్యాడు. స్లోగా ఆడటంతో ఆ మ్యాచ్ లో భారత్ ఓడిపోయిందన్న విమర్శలకు తన బ్యాట్ తో తగిన రీతిలో జవాబిచ్చిన పాండ్యా.. కేవలం 27 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. టీ20ల్లో భారత్ తన జోరును ప్రదర్శిస్తోంది. ఈ ఏడాది సొంతగడ్డపై తొలి టీ20 సిరీస్ ను భారత్ సాధించింది. సొంతగడ్డపై భారత్ కిది వరుసగా 17వ టీ20 సిరీస్ కావడం విశేషం. శుక్రవారం పుణేలో జరిగిన నాలుగో టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో విజయం సాధించింది. బౌలర్లందరూ సమష్టిగా రాణించడంతో మళ్లీ గెలుపుబాటలోకి భారత్ ఎక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ దిగిన భారత్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఇంగ్లాండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్ లో భారత్ కు అన్ని కలిసి వచ్చాయి. ముఖ్యంగా చేసిన రెండు మార్పులు చాలా కలిసి వచ్చాయి. బ్యాటింగ్ లో పాండ్యాతోపాటు రింకూ సింగ్, శివమ్ దూబే సత్తా చాటారు. అలాగే కంకషన్ కు గురై దూబే మైదానం వీడగా, అతని స్థానంలో వచ్చిన హర్షిత్ రాణా మూడు వికెట్లతో సత్తా చాటాడు. తాజా విజయంతో సిరీస్ ను 3-1తో భారత్ కైవసం చేసుకుంది. సిరీస్ లో ఆఖరుదైన ఐదో టీ20 ముంబైలో ఫిబ్రవరి 2 (ఆదివారం) జరుగుతుంది. ఆ తర్వాత ఈనెల 6 నుంచి ఇరుజట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది.

## అరుణ్ జైట్లీ స్టేడియంలో బయటపడ్డ భద్రతా వైఫల్యం

టీమ్‌ఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటం వల్ల ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు పోటెత్తారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ, అతడిని చూసేందుకూ ఫ్యాన్స్ మైదానానికి భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత చర్యలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించింది. సెక్యూరిటీని దాటుకొని మ్యాచ్? మధ్యలో ముగ్గురు అభిమానులు విరాట్?వైపు మైదానంలోకి దూసుకొచ్చారు. శనివారం విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. కోహ్లీ పాదాలను తాకేందుకు యత్నించారు. తొలి రోజు ఆటలోనూ ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ భద్రత విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెండు సార్లు స్టార్ ప్లేయర్ విషయంలో భద్రతా వైఫల్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు? రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ తొలి ఇన్నింగ్స్?లో (6) సింగిల్ డిజిట్‌కే ఔటయ్యాడు. సంగ్వాన్ బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ బంతిని ఆడటంలో విఫలమైన కోహ్లీ వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి విఫలమైన స్టార్ బ్యాటర్ల తాజా జాబితాలో కోహ్లీ కూడా చేరిపోయాడు. ఇంతకుముందు రౌండ్ మ్యాచ్?లో రిషభ్ పంత్, రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కూడా రాణించలేకపోయారు.

## సబ్‌స్టిట్యూషన్‌పై చెలరేగుతున్న దుమారం

### తప్పుబడుతున్న బట్లర్, మాజీ క్రికెటర్లు

టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. అతను బరిలోకి దిగడాన్ని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో సహా మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 3-1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా టీ20ల్లోకి అరంగేట్రం చేసి మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. మూడు కీలక వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శివమ్ దూబే కంకషన్ గాయానికి గురవ్వడంతో అతని స్థానంలో బరిలోకి దిగాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా ఆఖరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ వేసిన బౌన్సర్ శివమ్ దూబే హెల్మెట్‌కు బలంగా తాకింది. రూల్స్ ప్రకారం ఫిజియోలు వచ్చి అతన్ని పరీక్షించారు. బాగానే ఉందని చెప్పిన శివమ్ దూబే బ్యాటింగ్ కూడా కొనసాగించాడు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ అతను ఫీల్డింగ్ చేయలేదు. రెండు ఓవర్ల తర్వాత అతని స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగాడు. 3 వికెట్లు తీయడంతో పాటు జోస్ బట్లర్ క్యాచ్ అందుకున్నాడు. అయితే ఇది రూల్స్‌కు విరుద్ధమని, అన్యాయమని జోస్ బట్లర్ అసహనం వ్యక్తం చేశాడు. హర్షిత్ రాణా శివమ్ దూబేకు సరిపోలే ఆటగాడు ఏ మాత్రం కాదని మండిపడ్డాడు. ఈ నిర్ణయం తమ విజయాన్ని ప్రభావితం చేసిందన్నాడు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూషన్ రూల్ తీవ్ర చర్చనీయాంశమైంది. అసలు ఈ రూల్ ఏంటో తెలుసుకుందాం. క్రికెట్‌లో ప్రమాదాలు తగ్గించడానికి, ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం వంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ ఈ కంకషన్ రూల్ తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలనే నియమం పెట్టింది.

# పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు

### కొందరు తమ లిమిట్స్‌ను దాటుతున్నారు

### పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ



టీమ్‌ఇండియాపై వీలు చిక్కినప్పుడల్లా సెటైర్లు వేస్తుంటారు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ. సందర్భం ఏదైనా సరే ఆయన దాన్ని భారత్‌తో ముడిపెట్టి మాట్లాడుతుంటారు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి రెడీ అవుతాయన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఆయన, ఆ సమయంలోనూ భారత్‌పై తనకున్న ఆక్రోశాన్ని బయపెట్టారు. "బయట నుంచి కామెంట్లు చేసే కొందరు తమ లిమిట్స్?ను దాటుతున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా పూర్తి కాలేదని, పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందంటూ బోర్డర్‌కు అవతలి నుంచి కూడా చాలా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా నేను మీకు హామీ ఇస్తున్నాను. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా మేము గ్రాండ్?గానే నిర్వహిస్తాం. మేం చేసే ఈ ఏర్పాట్ల గురించి ఎన్ని కామెంట్లు వచ్చినా సరే అస్సలు వెనకడుగు వేయం. రాత్రింబవళ్లు పీసీబీ అధికారులు దీని కోసం ఎంతగానో కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు మేము సంసిద్ధమవుతున్నాం. వారి సేఫ్టీకి మేము బాధ్యత వహిస్తాం. టోర్నీ నిర్వహణకు మా నుంచి ఎటువంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని నక్వీ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 16న లాహోర్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నట్లు నక్వీ తెలిపారు. గత సంప్రదాయాలకు భిన్నంగా ఈసారి కెప్టెన్లతో ఫొటోషూట్‌లు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు ఉండవని, కొన్ని జట్ల ట్రావెలింగ్ షెడ్యూల్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఓపెనింగ్ సెరిమనీకి సభ్య దేశాల క్రీడా మంత్రులతో పాటు కొందరు అధికారులకు ఆహ్వానం పంపిస్తామని అన్నారు. ఆతిథ్యదేశంగా అది తమ బాధ్యత అని పేర్కొన్నారు. భారత్ ప్రతినిధులను ఈ వేడుకకు పిలవనున్నట్లు తెలిపారు.

# విశ్వజి

# ప్రీ డయాబెటిస్ డైట్ ఏంటి?



డయాబెటిస్‌తో పాటు ఇప్పుడు ప్రీ డయాబెటిస్ అన్నది కూడా ఆరోగ్య హెచ్చరికలా డాక్టర్లు చెబుతున్నారు. ఈ దశలో ఉన్నవాళ్లు ఏవైనా ఆహార అలవాట్లు మార్చుకోవడం ద్వారా మధుమేహం రాకుండా పొడిగించుకునే అవకాశం ఉందా. వాళ్లు ఇందుకు ఏం చేయాలో తెలుపగలరు? డయాబెటిస్‌కు ముందు దశలో మనం బరువు పెరగడాన్ని గమనించవచ్చు. దీంతో శరీరంలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ వస్తుంది. అస్తవ్యస్తమైన ఆహారపు సమయాలు, అలవాట్లు ఉన్న వాళ్లతో పాటు పీసీఓఎస్ ఉన్నవాళ్లకూ ఈ ఇన్సులిన్ సమస్య వస్తుంది. అలాగే విటమిన్ డి, విటమిన్ బి12 తక్కువగా ఉండటం వల్ల కూడా ఈ ఇబ్బంది తలెత్తుతుంది. ఒకప్పటితో పోలిస్తే ఇప్పటి ఆహార అలవాట్లు, జీవనశైలి చాలా మారింది. ఇప్పుడన్నీ స్మార్ట్. ఎంత కదలకుండా అన్ని పనులూ చక్కబెడితే అంత గొప్ప అనుకుంటున్నాం. కాబట్టి జీవక్రియ దానికి తగ్గట్టే తయారవుతుంది. బరువు పెరిగిపోతున్నాం. మధుమేహం బారిన పడుతున్నాం. అంతేకాదు, ప్రకృతి సహజ ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్ (వాపులు)ను ఇవి తగ్గిస్తాయి. అలాగే ఇన్సులిన్ పనితీరు బాగుండేందుకు తక్కువ మోతాదులోనే అయినా విటమిన్–డి 3 చాలా అవసరం. చీజ్, చేపల్లాంటి వాటిలో ఇది ఉంటుంది. లేదా సప్లిమెంట్‌గానూ తీసుకోవచ్చు. అలాగే ఎండలో సమయం గడపడం చాలా ముఖ్యం. క్యాల్షియం, ఐరన్‌లాంటి సూక్ష్మ పోషకాలు కూడా డయాబెటిస్‌ని వాయిదా వేయడంలో తోడ్పడతాయి. వీటికోసం పాలు, పెరుగు, సీ ఫుడ్, క్యాల్షియం ఫోర్టిఫైడ్ ఆహారాలు తీసుకోవాలి. నువ్వులు, బెల్లంలాంటి వాటిలో ఐరన్ దొరుకుతుంది. మైదా, పంచదారలాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం మానేయాలి. పండ్లు, కూరగాయల్లాంటి సహజ ఆహారానికి చోటివ్వాలి. సూర్యరశ్మి పడే సమయంలో కనీసం 45 నిమిషాలు వ్యాయామం చేయాలి. అలాగే ఆకుకూరలు వారానికి మూడు సార్లు తీసుకోవాలి. రాత్రి భోజనం త్వరగా పూర్తి చేయాలి. ఆహారానికి ఆహారానికి మధ్య ఎక్కువ విరామం ఇవ్వకుండా జాగ్రత్తపడాలి. పండ్ల రసాలు ముఖ్యంగా విటమిన్– డి శరీరం శోషించుకునేందుకు నిల్వ ఉంచేందుకు ఉపయోగపడే విటమిన్–సి కలిగిన నారింజ, నిమ్మ, బత్తాయిలాంటి పండ్ల రసాలు, ఇతర పండ్లు తీసుకోవాలి. వీటితో పాటు పీచులు అధికంగా ఉండే చిరుధాన్యాలు, గోధుమల్లాంటివి తినాలి. వాల్‌నట్, బాదం, అవిసెల్లాంటి గింజలు కూడా మేలు చేస్తాయి. ముఖ్యంగా ఆల్కహాల్, సిగరెట్ వదిలేయాలి.



## జుట్టుకు కలర్స్ తెగ వేస్తున్నారా? హెయిర్ కలర్స్‌తో ఏం జరుగుతుందంటే!

ప్రస్తుత మన జీవన శైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి వివిధ కారణాలు చిన్న వయసులోనే జుట్టు తెల్లబడిపోతున్న సమస్యతో చాలామంది బాధపడే పరిస్థితి తీసుకు వచ్చింది. ఇక తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న చాలామంది యూత్ రకరకాల హెయిర్ కలర్స్ వేసుకోవడానికి అలవాటు పడుతున్నారు. ఇక మార్కెట్లో యూత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రకరకాల కంపెనీలు మంచి బ్రాండెడ్ హెయిర్ కలర్స్ ను తీసుకు వస్తున్నాయి. హెయిర్ కలర్స్ తో రకరకాల సమస్యలు యువతకు వారికి ఇష్టమైన రకరకాల కలర్స్ ను అందుబాటులోకి తెస్తున్నాయి. అయితే ఇలా జుట్టుకు రంగులు వేసుకుంటే చూడ్డానికి బానే ఉంటుంది అని యువత ఫీల్ అవుతున్నారు. కానీ తరచూ ఇలా రంగు వేసుకోవడం వల్ల చాలా రకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక హెయిర్ కలర్ వేసుకోవడం వల్ల ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. హెయిర్ కలర్స్ వేసుకుంటే జుట్టుకు ఇలా నష్టం హెయిర్ కలర్ ఎక్కువగా వాడడం వల్ల జుట్టులో ఉండే న్యాచురల్ ఆయిల్స్ తొలగిపోతాయి. దీనివల్ల జుట్టు పొడిగాను, నిర్జీవంగాను తయారవుతుంది. అటువంటి పరిస్థితుల్లో జుట్టు పెరగదు. జుట్టు రాలిపోయే సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇక హెయిర్ కలర్స్ ఎక్కువగా వేసుకునే వారికి జుట్టుకు సంబంధించి క్యూటికల్స్ దెబ్బతింటాయి. జుట్టు సగంలో తెగిపోయే అవకాశం ఉంటుంది. జుట్టు నిర్జీవంగా మారిపోతుంది. హెయిర్ కలర్స్ కెమికల్స్ తో అలర్జీలు మార్కెట్లో దొరికే రకరకాల హెయిర్ కలర్స్ లో కెమికల్స్ ఎక్కువగా ఉండటం వల్ల ఈ కెమికల్స్ కొంతమంది శరీరానికి పడకపోవచ్చు దీనివల్ల వారికి చిరాకు, దురద, చర్మం ఎర్రగా మారడం, అలర్జీలు రావడం, వాపు రావడం వంటి సమస్యలు వస్తాయి. కనుక హెయిర్ కలర్స్ వేసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. చర్మానికి సంబంధించిన ఏవైనా అలర్జీలు ఫీల్ అయితే వెంటనే డెర్మటాలజిస్ట్ ను సంప్రదించాలి. హెయిర్ కలర్స్ తో క్యాన్సర్ ముప్పు హెయిర్ కలర్స్ లో అమోనియా అనే కెమికల్ ను ఉపయోగిస్తారు. దీని వల్ల కొందరిలో శ్వాస తీసుకోవడం వల్ల ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. ఇక అంతే కాదు దీర్ఘకాలంగా హెయిర్ కలర్లను వేసుకోవడం కారణంగా కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హెయిర్ కలర్స్ ఉపయోగించేవారు ఈ విషయంలో ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి డెర్మటాలజిస్టుల సూచనల మేరకే హెయిర్ కలర్స్ ఉపయోగిస్తే మంచిదని చెబుతున్నారు.

# నిమ్మకాయ.. నేరుగా వద్దు!



అందాన్ని కాపాడుకునేందుకు ఆడవాళ్లు ఎన్నో ప్రయోగాలు చేస్తుంటారు. ముఖం కాంతిమంతంగా, మచ్చలు లేకుండా కనిపించాలని రకరకాల పరిష్కారాలను వెతుక్కుంటారు. తెలిసినవాళ్లు.. తెలియనివాళ్లూ చెప్పిన టిప్స్ పాటిస్తుంటారు. అయితే.. ఇలా చర్మానికి ఏదిపడితే అది అప్లయి చేయడం వల్ల దుష్ప్రభావాలు కలిగే ప్రమాదం ఉంటుంది. అలాంటివాటిలో నిమ్మకాయ ఒకటి. ఆరోగ్యానికి భరోసా ఇచ్చే నిమ్మకాయ.. కొన్ని సందర్భాల్లో అందానికి శత్రువుగా మారుతుంది. కాబట్టి.. ముఖ వర్ఛస్సు కోసం నిమ్మకాయను వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నిమ్మకాయలో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. చర్మ సమస్యలను నయంచేసే సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గానూ ఇది పనిచేస్తుంది. కానీ, అధిక ఆమ్ల లక్షణాలు కలిగిన నిమ్మకాయను ముఖానికి నేరుగా అప్లయి చేయకూడదు. ఇలా చేస్తే చర్మం పాడయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆమ్లత్వం అధికంగా ఉండే నిమ్మకాయను చర్మంపై నేరుగా రుద్దితే.. చర్మం పీహెచ్ బ్యాలెన్స్ చెదిరిపోతుంది. దీనివల్ల రకరకాల సమస్యలు తలెత్తుతాయి. చిన్న వయసులోనే చర్మంపై ముడతలకు వచ్చే ప్రమాదం ఉంటుంది. మొటిమల సమస్యను పెంచి, ముఖంపై నల్లటి మచ్చలు ఏర్పడవచ్చు కూడా! నిమ్మకాయను రాసుకుంటే.. చర్మం మరింత సున్నితంగా మారుతుంది. దీంతో ఎండలోకి వెళ్లినప్పుడు.. ఇట్టే వడదెబ్బకు గురవుతుంది. హైపర్‌పిగ్మెంటేషన్‌కూ దారి తీస్తుంది. నిమ్మకాయను ముఖానికి నేరుగా రుద్దితే.. చర్మంపై పొక్కులు ఏర్పడతాయి. చర్మంపై వాపు, దురద, మంట, ఎర్రబడటం వంటి సమస్యలూ కనిపిస్తాయి. వీటిని తెలిసినా తీసుకుంటే.. సమస్య మరింత తీవ్రమవుతుంది. ముఖ్యంగా.. సున్నితమైన చర్మం ఉండేవారు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయకు సున్నిపిండి, ముల్తానీమట్టి, గ్లిజరిన్, కొబ్బరినూనె, అలోవెరా జెల్ మొదలైనవి కలిపి అప్లయి చేసుకుంటే మంచిది.

## పంచదారకు బదులుగా బెల్లం తీసుకుంటున్నారా? ఇది తెలుసుకోండి

ప్రస్తుత రోజుల్లో చాలామంది పంచదార వాడకం తగ్గించేస్తున్నారు. మధుమేహానికి భయపడటంతోపాటు పంచదార తింటే అనేక అనారోగ్యాలు కలుగుతాయనే భయంతో సాధ్యమైనంతవరకు పంచదారకు, పంచదారతో చేసిన తీపి పదార్థాలకు దూరంగా ఉంటున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా బెల్లం వాడుతున్నారు. బెల్లం కూడా తెల్లగా ఉంటోంది. అలా కాకుండా రంగులేని బెల్లం వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. పంచదారకన్నా బెల్లంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. బెల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది... బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది... బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది... బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారిస్తుంది. ఎముకలు బలపడతాయి... బెల్లంలో కాల్షియం ఉండటం వల్ల ఎముకలు బలపడతాయి. శక్తిని ఇస్తుంది... బెల్లంలో ఐరన్, కాల్షియం, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది... బెల్లంలో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. దీన్ని తినడం వల్ల కాలేయం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. [illegible] ఈసారి ట్రంప్ పాకులు వీరికే.. భారతీయులపై తీవ్ర ప్రభావం..! పంచదార కంటే బెల్లం ఎందుకు మంచిది? సహజ తీపి... బెల్లం సహజంగా తయారయ్యే తీపి పదార్థం. దీని తయారీలో ఎలాంటి రసాయనాలు వాడరు. పోషకాలు ఎక్కువ... బెల్లంలో పంచదార కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయి.

# మార్కెట్

## జనవరి జీఎస్టీ వసూళ్లలో 12.3 శాతం గ్రోత్.. !

గతేడాదితో పోలిస్తే జనవరిలో జీఎస్టీ వసూళ్లు 12.3 శాతం వృద్ధి చెంది రూ.1.96 లక్షల కోట్లకు చేరుకున్నాయి. పండుగల సీజన్ తర్వాత వాడకం నెమ్మదించడంతో 2023తో పోలిస్తే 2024 డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 7.3 శాతం వృద్ధితో రూ.1.77 లక్షల కోట్ల వద్ద నిలిచాయి. 2024 నవంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 8.5 శాతం పెరిగినా, డిసెంబర్‌లో నెమ్మదించాయి. ఇక మొత్తం జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.36,100 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ.44,900 కోట్లు, ఐజీఎస్టీ వసూళ్లు రూ.1.01 లక్షల కోట్లు, జీఎస్టీ సెస్ వసూళ్లు రూ.13,400 కోట్లు నమోదయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్ల రూపంలో ఆదాయం 11 శాతం వృద్ధి చెంది రూ.11.78 లక్షల కోట్లకు చేరుతుందని కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌కు సమర్పించిన బడ్జెట్‌లో తెలిపింది.




## కొత్త ఐటీ విధానంలో కనీస పన్ను మినహాయింపు పరిమితి ఎంతో తెలుసా..!




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సర (2025–26) బడ్జెట్‌ను శనివారం పార్లమెంట్‌కు సమర్పించారు. బడ్జెట్‌లో కీలకమైన ఆదాయం పన్ను శ్లాబ్ విషయమై మధ్య తరగతి వర్గానికి కాస్త రిలీఫ్ కల్పించారు. రూ.4 లక్షల వరకూ ఆదాయం పన్ను ప్రాథమిక మినహాయింపు [illegible] కల్పించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో నూతన ఆదాయం పన్ను విధానం కింద రూ.3 లక్షల వరకూ కనీస పన్ను మినహాయింపు కల్పించారు నిర్మలా సీతారామన్. 2023–24లో నూతన ఆదాయం పన్ను విధానం ద్వారా కనీస పన్ను మినహాయింపు రూ.2.5లక్షలకే పరిమితం చేశారు. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో దాన్ని రూ.3 లక్షలకు పెంచారు నిర్మలా సీతారామన్. వివిధ పన్ను పొదుపు పథకాలతో కలిసి ఉన్న పాత ఆదాయం పన్ను విధానంలో చివరగా 2014 లో రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు మాత్రమే కనీస పన్ను మినహాయింపు పరిమితి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది. కనీస పన్ను మినహాయింపు పరిమితికి మించి ఆదాయం పెరిగితే సదరు పన్ను చెల్లింపుదారులు కనీస శ్లాబ్ ఆదాయం పన్ను చెల్లించాల్సిందే. కొన్ని ప్రత్యేకమైన కేసుల్లో తప్ప.. స్థూల పన్ను ఆధారిత ఆదాయం కొత్తగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన కనీస పరిమితిని దాటినా ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. విధానానికి అనుగుణంగా పన్ను మినహాయింపులు ప్రతి పన్ను చెల్లింపుదారుడికి సంబంధిత ఆర్థిక సంవత్సరంలో తాను ఎంచుకునే ఆదాయం పన్ను విధానాన్ని బట్టి కనీస పన్ను మినహాయింపు లభిస్తుంది. నూతన పన్ను విధానాన్ని ఎంచుకుంటే వయస్సుతో సంబంధం లేకుండా రూ.3 లక్షల వరకు మాత్రమే కనీస పన్ను మినహాయింపు లభిస్తుంది. ఒకవేళ, పన్ను చెల్లింపుదారుడు ఒక ఆర్థిక సంవత్సరంలో పాత ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకుంటే.. సంబంధిత వ్యక్తి వయస్సును బట్టి పన్ను మినహాయింపు లభిస్తుంది. సదరు వ్యక్తి వయస్సు 60 ఏండ్లలోపు అయితే పాత ఆదాయం పన్ను విధానంలో రూ.2.5 లక్షల వరకూ పన్ను మినహాయింపు లభిస్తుంది. ఒకవేళ, పన్ను చెల్లింపుదారుడు 60 ఏండ్లు గానీ, 80 ఏండ్లలోపు వయస్సు కలిగి ఉంటే సీనియర్ సిటిజన్‌గా రూ.3 లక్షల వరకూ పన్ను మినహాయింపు పొందుతారు.

## కేంద్ర బడ్జెట్.. గిగ్ వర్కర్లకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్థిక మంత్రి

ప్రస్తుతం జొమాటో, స్విగ్గీ, జెప్టో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ డెలివరీ సంస్థలు ప్రజలకు విశేష సేవలందిస్తున్నాయి. తమకు కావాల్సిన సరకులు, ఫుడ్ వంటివి వీటి ద్వారా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే ఇంటికే డెలివరీ చేస్తున్నారు. అయితే, ఆన్‌లైన్ ఫుడ్, గ్రాసరీ వంటి ఆన్‌లైన్ డెలివరీ యాప్స్‌లో వర్క్ చేసే వర్కర్లకు ఇప్పటి వరకూ ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు. ఈ క్రమంలో తాజా బడ్జెట్‌లో కేంద్రం వారికి గుడ్ న్యూస్ చెప్పింది. గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా సౌకర్యంతో పాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ బడ్జెట్ స్పీచ్‌లో ఈ మేరకు ప్రకటించారు. ఈ–శ్రమ్ పోర్టల్ కింద గుర్తింపు కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పించనున్నట్లు వివరించారు. ఈ నిర్ణయంతో కోటి మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం కలగనుంది.

## ఒడిదొడుకుల మధ్య ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2025–26 కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లలో ఫ్లాట్‌గా ముగిశాయి. శనివారం ఉదయం లాభాలతో ప్రారంభమైనా.. తిరిగి నష్టాల్లోకి పడిపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ–30 ఇండెక్స్ సెన్సెక్స్ స్వల్పంగా 5.39 పాయింట్ల లాభంతో 77,505.96 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 77,899.05 పాయింట్ల గరిష్టానికి చేరుకుని.. తిరిగి 77,006.47 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. ఎన్ఎస్ఈ–50 సూచీ నిఫ్టీ 26.25 పాయింట్ల లబ్ధితో 23,482.15 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో 23,632.45 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి.. తిరిగి 23,318.30 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. బీఎస్ఈ–30లో జొమాటో ఏడు శాతానికి పైగా లబ్ధి పొందగా, ఐటీసీ హోటల్స్, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టైటాన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్‌ నష్టాలతో ముగిశాయి. శుక్రవారం వరకూ దేశీయ స్టాక్ మార్కెట్లలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,188.99 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేశారు. గ్లోబల్ క్రూడాయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌పై 0.29 శాతం తగ్గి 76.67 డాలర్ల వద్ద తచ్చాడుతున్నది.

# మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం

### రూ. 1.70 కోట్లు విలువైన నగలను కాజేసిన వైనం

### దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు




అమరావతి : మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం జరిగినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ బ్యాంకులో శుక్రవారం గోల్డ్ స్థానంలో రోల్డ్ గోల్డ్ నగలు పెట్టి, రూ. 1.70 కోట్లు విలువైన నగలను కాజేశారు. ఈ మోసం ఘటనలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు, ఇంకొంత మంది సిబ్బంది పాలుపంచుకుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్యాంకులో భద్రపరిచిన నగలు రోల్డ్ గోల్డ్‌గా ఎలా మారాయి, వాటిని ఎలా కొట్టేశారనే దానిపై ఆరా తీయనున్నారు. ఆ క్రమంలో బ్యాంకులో పనిచేసిన ఉద్యోగులందరినీ కోర్టు ముందు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. అయితే దాదాపు రూ. 1.70 కోట్లు విలువైన గోల్డ్ బ్యాంకులో భద్రపరిచినట్లు తెలుస్తోంది. ఈ నగలు పదిరోజుల క్రితం రోల్డ్ గోల్డ్ నగలతో మార్చినట్లు తెలుస్తోంది. మలిచిపట్నం బ్యాంకులోని శ్రీవిద్యాధర్ అనే ఖాతాదారుడు తన నగల జమబాక్స్‌ని తెరిచినపుడు వాటి స్థానంలో పెద్ద వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో అసలు నగల స్థానంలో ఉండాల్సిన పసిడి బంగారు నగలు రోల్డ్ గోల్డ్ నగలుగా మారిపోయాయి. దీంతో బ్యాంకు సిబ్బందితోపాటు ముఖ్యంగా అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావుపై అనుమానాలు ఎక్కువగా ఉన్నాయనిపిస్తోంది. ఈ తరహా మోసాలు గత కొన్ని రోజుల నుంచి మచిలీపట్నంలోని కొన్ని ఇతర బ్యాంకుల్లో కూడా సంభవించాయని స్థానికులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, అవి ఇంకా దొరకలేదని బాధితులు వాపోతున్నారు. మోసానికి గురైన ఖాతాదారులు, తమ నగలను తిరిగి పొందలేకపోవడంతో వారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ఇప్పటికే బ్యాంకులోని సిబ్బందిని ప్రశ్నించామని చెబుతున్నారు. నగలు ఎలా మార్చడం జరిగిందో, అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు ఇందులో పాత్ర ఉందో తెలుసుకోవాలన్న దిశలో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారిని త్వరలో అరెస్టు చేసి కట్టుదిట్టంగా శిక్ష విధించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

## నిధులు ఇవ్వనివారే పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటు

### శాప్ ఛైర్మన్ రవి నాయుడు



అమరావతి : గతంలో వైసీపీ నేతలు ఫీజు రీయింబర్స్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా, ఇప్పుడు పోరుబాట పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటని శాప్ ఛైర్మన్ రవి నాయుడు విమర్శించారు. శనివారం కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలోని డీఎస్ఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఈ అంశాన్ని రాజకీయంగా వినియోగించుకుని ప్రజల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ పథకం ద్వారా ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని జగన్ తన ప్రభుత్వంలో నీరు గార్చారని రవి నాయుడు అన్నారు. వారి వల్ల అనేక మంది విద్యార్థులు డబ్బులు కట్టలేదని, వారికి సంబంధించిన రెండు లక్షల సర్టిఫికెట్లు ఇంకా కాలేజీల్లోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అవుతుందని, విద్యార్థులు వైసీపీ నేతల డైవర్షన్ పాలిటిక్స్ నమ్మొద్దని సూచించారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ. 119 కోట్ల స్కాం జరిగిందని పేర్కొన్న రవి నాయుడు, దీనిపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని కోరారు. "మాజీ మంత్రి రోజా, మాజీ శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, చివరికి జగన్ పై కూడా చర్యలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నారైలు ఏపీ క్రీడాకారులను దత్తత తీసుకోవాలని రవి నాయుడు అభ్యర్థించారు. మీకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక గౌరవం ఇస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో క్రీడాకారుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో చేస్తున్న పథకాలను వివరించారు. కర్నూలులో రెండు క్రీడా సముదాయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. "క్రీడాకారులకు ఒక్కో జిల్లాకు ఒక్కోరకం డ్రెస్ కోడ్‌లతో దుస్తులు, ఖర్చులకు ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది. మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రవి నాయుడు అన్నారు.
మూడున్నర కోట్లతో పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని అభివృద్ధి చేశా

## బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు

### బీహార్ ఎన్నికల కోసం మాత్రమే తాయిలాలు

### ఎక్స్ వేదికగా జైరామ్ రమేశ్ విమర్శలు

న్యూఢిల్లీ : ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. 'బడ్జెట్' రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది. 'వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించింది' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌ను నాడు అరుణ్ జైట్లీ సూచనల మేరకు భాజపా దెబ్బతీసిందని మరో పోస్టులో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించేందుకు.. తాజాగా ఆర్థిక మంత్రి చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ కూడా స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



## దేశాభివృద్ధి ప్రోత్సహించేలా బడ్జెట్


### సీఐఐ ఛైర్మన్ డీవీ రవీంద్రనాథ్

అమరావతి : కేంద్ర బడ్జెట్ 2025పై కాన్ఫిడిరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ స్పందించింది. బడ్జెట్‌లో చాలా అంశాలు దేశానికి ప్రోత్సాహకంగా ఉందని సీఐఐ ఛైర్మన్ డీవీ రవీంద్రనాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ న్యూ ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు మిడిల్ క్లాస్‌కు ఉపయోగపడుతుందని.. ఇది పెద్ద విప్లవమే అని చెప్పాలన్నారు. 12 లక్షల వరకూ ఇన్‌కమ్‌ట్యాక్స్ లేకపోవడం చాలా మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. టీడీఎస్ సీనియర్ సిటిజన్స్‌కు 2.5 నుంచి 6లక్షలకు పెంచారని డీవీ రవీంద్రనాథ్ తెలిపారు. బడ్జెట్ వ్యవసాయ రంగానికి గొప్ప ఊతం ఇచ్చేలా ఉందని సీఐఐ మాజీ ఛైర్మన్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గ్రామాల్లో మహిళలకు ఉపాధి కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భర్‌గా మారేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయిల్ సీడ్స్‌ను ప్రోత్సహించేలా చర్యలు ఉన్నాయన్నారు. బిహార్‌లో మఖానా బోర్డు పెట్టాలని నిర్ణయించారని అది మంచి పరిణామమని తెలిపారు. కాటన్ విషయంలో ఇంపోర్టులు తగ్గించి లోకల్‌గా హైఈల్డింగ్ వెరైటీలు తేవాలని మేజర్ ఫండింగ్ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల ఎక్సపోర్టుకు ఐదేళ్ల మిషన్ ఇచ్చారని తెలిపారు. ఈ రంగంలో 60 వేల కోట్ల వరకూ ఎక్స్‌పోర్టు రీచ్ అయ్యే వరకూ ఎంకరేజ్ చేస్తామన్నారని చెప్పారు. కిషాన్ క్రెడిట్ కార్డులకు 3 లక్షల నుంచి 5 లక్షలు వరకూ పెంచారన్నారు. యూరియా దిగుమతిని తగ్గించి ఇక్కడే ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 10 లక్షల వెరైటీలతో జీన్ బ్యాంకు ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. ఇది బయోటెక్నాలజీకి సంభందించి మంచి నిర్ణయమని లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. ఎంఎస్ఎంఈ లో రెండు అంశాలను ప్రధానంగా కవర్ చేశారని మాజీ సీఐఐ ఛైర్మన్ డి.రామకృష్ణ అన్నారు. స్టార్టప్‌కు క్రెడిట్ గ్యారెంటీ స్కీం, లోన్స్ విషయంలో సానుకూలంగా ఉన్నారన్నారు. ఫుట్ వేర్, టాయిస్, ఫుడ్ వంటివి అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో తెస్తామనడం మంచిదే అని చెప్పారు. ఏఐని అగ్రికల్చర్, హెల్త్‌లలో ఎలా అప్లై చేయాలని అనే ప్లాన్ ఉన్నట్టు చెప్పారన్నారు. అయితే ఈ సారి బడ్జెట్ మొత్తంగా కాస్తా డిసప్పాయింట్‌మెంట్ ఉందన్నారు. 40 శాతం యువతకు ఉద్యోగాలు లేవని.. వారికి స్కిల్ పెంచి మెయిన్ స్ట్రీంలోకి తేవాలి అనేది ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్టులు పెంచడంతో పాటు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ పైనా మాట్లాడడం మంచిదే అని రామకృష్ణ పేర్కొన్నారు.

## తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

### 4న రథసప్తమి వేడుకలు


### 4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు



తిరుమల : తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

## బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు

అమరావతి : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదాను కల్పించింది. గత దశాబ్దకాలంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. 2024లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో రాష్ట్రకూటమి కీలకంగా మారింది. గత ఏడు నెలలుగా కేంద్రం రాష్ట్రానికి ఆపన్నహస్తం అందిస్తూ వస్తుంది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ. 11,440 కోట్లను కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద ప్రకటించింది.



## విద్యార్థులతో కారు కడిగించిన టీచర్

### విచారణ చేపట్టిన అధికారులు.. తల్లిదండ్రుల ఆగ్రహం



అమరావతి : ముగ్గురు విద్యార్థులతో ఓ ఉపాధ్యాయురాలు తన కారును కడిగించిన సంఘటన రాజమండ్రి జిల్లా రంగంపేట మండలంలోని వెంకటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలిసిన విద్యాశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. పైగా స్థానిక ప్రభుత్వ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించారు. ఈ సంఘటన గురించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలు.. విద్యార్థుల భద్రతకే ప్రాధాన్యతనిచ్చే స్థలాలుగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాల ప్రకారం ఉపాధ్యాయులైనా సరే, విద్యార్థుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పని చేయించే ఏ విధానమైనా కూడా విద్యార్థుల విషయంలో అనుకూలంగా ఉండాలన్నారు. ఒకవేళ విద్యార్థులపై పని ఒత్తిడి తీసుకొస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా, బుద్ధులు చెప్పాల్సిన టీచర్లు, ఇలా విద్యార్థులతో పనులు చేయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పనులు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పిల్లల సంరక్షణ బాధ్యత ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాలకార్మిక చట్టం ప్రకారం, 14 సంవత్సరాల వయస్సులోపు చిన్న పిల్లలు పనుల్లో పాల్గొనడం నిషేధించబడింది. ఇది విద్యార్థులను అనవసరంగా పనిలో బలవంతం చేయడాన్ని అరికట్టడానికి రూపొందించబడింది. 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరూ పాఠశాలలో చదువు, ఆటలు ఇతర సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనాలని తెలుపుతుంది. ఈ చట్టం ప్రకారం విద్యార్థులను ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో అనవసరమైన పనుల్లో బలవంతంగా పనిచేయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం : జిల్లాలోని కల్లు గీత కార్మికులు మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఈఎస్) రామమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి ఐదో తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 7న కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో కలెక్టర్ సమక్షంలో లాటరీ తీస్తామన్నారు. జిల్లాలో 14 మద్యం షాపులను కల్లుగీత కార్మికులైన ఈడిగ, గౌడ్, గౌడ, గౌండ్ల, కళాలి కులస్థులకు కేటాయించినట్లు తెలిపారు. ఈడిగకు 9, గౌడ్‌కు 2, గౌడ, గౌండ్ల, కళాలి కులస్థులకు ఒక్కొక్కటి చొప్పున దుకాణాలు కేటాయించామన్నారు. ఈడిగ కులస్థులు గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం, మున్సిపాలిటీలు, కంబదూరు, గుమ్మఘట్ట, గుంతకల్లు రూరల్, రాప్తాడు, బెళుగుప్ప మండలాల్లో దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గౌడ్ కులస్థులు అనంతపురం నగర పాలక సంస్థ, గుత్తి రూరల్ మండలంలోని దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గౌడ రాయదుర్గం రూరల్, గౌండ్ల కులస్థులు డి.హీరేహాళ్, కళాలి కులస్థులు తాడిపత్రి మున్సిపాలిటీలోని దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని 10 ఎక్సైజ్ పోలీసు స్టేషన్లల్లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. దరఖాస్తుదారులు రూ.2 లక్షలు నాన్‌రిఫండబుల్ దరఖాస్తు ఫీజు చెల్లించాలన్నారు. కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించినట్లు వివరించారు.

## నిర్మలమ్మ బడ్జెట్‌కు ప్రధాని ప్రశంసలు

న్యూఢిల్లీ : కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలమ్మను ప్రశంసించినట్లు తెలుస్తుంది. పార్లమెంట్‌లో బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలాసీతారామన్ కూర్చున్న ప్రదేశానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 'అందరూ మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు. బ్జడెట్ చాలా బాగుంది' అని మోదీ ఆమెతో పేర్కొన్నట్లు తెలుస్తుంది. మరోవైపు.. బ్జడెట్ ప్రసంగంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. 'ప్రధాని నరేంద్ర మోదీ హృదయంలో మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ చోటు ఉంటుంది. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుంది' అని ఆయన ట్వీట్ చేశారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

వికారాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



## రష్మిక డెడికేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్దతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.




## తంగలాన్‌కు అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.



## మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేదనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.




## సైఫ్ అలీఖాన్ కొడుకు సినిమా ఫస్ట్‌లుక్ రిలీజ్

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే ఇబ్రహీం ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహర్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే ఇబ్రహీం అలీఖాన్ ఓటీటీ డెబ్యూ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్, ఓటీటీ స్ట్రీమింగ్ వేదికను రివీల్ చేశారు మేకర్స్. ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్న చిత్రం నదానియన్. ఈ సినిమాలో శ్రీదేవి చిన్నకూతురు ఖుషి కపూర్ కథానాయికగా నటిస్తుంది. షాన గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రోడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోనేం మిశ్రా కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఈ చిత్రం యూత్‌ఫుల్ కథతో రాబోతున్నట్లు తెలుస్తుంది.




## తండేల్ ప్రీ రిలీజ్ వేడుక వాయిదా

నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్. మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా శనివారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. "ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ పాలి యాట గురితప్పేదే లేదేస్" అంటూ పోస్ట్ పెట్టింది. ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.



## మనం చేసే ర్యాగింగ్

### ఇతరుల ప్రాణాలు హరిస్తుంది : సమంత

సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.



## సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com